గోవిందా...గోవిందా...గోవిందా.. గోవిందా

నుదిటిరాతను మార్చేవాడా ఉచితసేవలు చేసేవాడా లంచమడగని ఓ మంచివాడా లోకమంతా ఏలేవాడా

స్వార్ధమంటూ లేనివాడా బాధలన్నీ తీర్చేవాడా కోర్కెలే నెరవేర్చేవాడా నాకునువ్వే తోడునీడా

గోవిందా గోవిందా..అరె బాగు చెయ్ నను గోవిందా బాగుచెయ్ నను గోవిందా

జూబ్లీహిల్స్ లో బంగ్లా ఇవ్వు లేనిచో హైటెక్సిటి ఇవ్వు హైజాకవ్వని ప్లైటొకటివ్వు వెంటతిరిగే శాటిలైటివ్వు

పనికిరాని చవటలకిచ్చి పరమబేవార్స్ గాళ్లకిచ్చి

నాకు ఎందుకు ఇయ్యవు పిలిచి కోట్లకదిపతి చెయ్ రా మెచ్చి

గోవిందా గోవిందా..బాగు చెయ్ నను గోవిందా అరె పైకితేనను గోవిందా గోవిందా...గోవిందా...

పెట్రోలడగని కారు ఇవ్వు బిల్లు ఇవ్వని బారు ఇవ్వు కోరినంత పుడ్డు పెట్టి డబ్బులడగని హోటలు ఇవ్వు

అసెంబ్లీలో బ్రోకర్ పోస్టో రాజ్యసభలో ఎం.పీ.సీటో పట్టుపడని మ్యాచ్ ఫిక్సింగ్ స్కాముల సంపాదనివ్వు

ఓటమెరుగని రేసులివ్వు లాసురాని షేరులివ్వు సింగిల్ నెంబర్ లాట్రీలివ్వు ట్యాక్స్ అడగని ఆస్తులివ్వు

పనికిరాని చవటలకిచ్చి పరమ బేవార్స్ గాళ్లకిచ్చి ||2||

నాకు ఎందుకు ఇయ్యవు పిలిచి కోట్లకధిపతి చెయ్ రా మెచ్చి

గోవిందా గోవిందా..అరెబాగు చెయ్ నను గోవిందా

వందనోట్ల తోటలివ్వు గోల్డ్ నిధుల కోటలివ్వు లేకపోతే వెయ్యిటన్నుల కోహినూర్ డైమండ్స్ ఇవ్వు

మాస్ హీరో చాన్సు లివ్వు హిట్టు సినిమా స్టోరీలివ్వు స్లిమ్ముగున్న సొమ్ములున్న హీరోయిన్నే వైపుగ ఇవ్వు

హాలీవుడ్ లో స్టూడియోనివ్వు స్విస్సుబ్యాంకులో బిలియన్లివ్వు

కోట్లుతెచ్చే కొడుకులనివ్వు హీరోలయ్యే మనవలనివ్వు

నన్నుకూడా సి.ఎం.చెయ్యి లేకపోతే పి.ఎం చెయ్యి తెలుగు తెరపై తిరుగులేని తరిగిపోని లైపు నియ్యి

గోవిందా గోవిందా బాగుచెయ్ నను గోవిందా

బాగుచెయ్ నను గోవిందా అరె పైకితేనను గోవిందా గోవిందా గోవిందా

లక్కుమార్చి నను కరుణిస్తే తిరుపతొస్తా త్వరగా చూస్తే

ఏడుకొండలు ఏసి చేస్తా ఎయిత్ వండర్ నీగుడి చేస్తా ....

అయ్య బాబోయ్ దేవుడు మాయమైపోయాడేంటీ



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org